epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దిన పత్రిక

ముల్కనూరు సహకార సంఘం పర్యటన



2

సంపుటి : 01 | సంచిక : 146 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం, 24 ఏప్రిల్ 2026 | పేజీలు : 2




## జర్నలిస్టుల సమస్యల

# పరిష్కారానికి కృషి

- తెలంగాణ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- ఘనంగా ప్రారంభమైన ఎన్‌యూజేఐ జాతీయ కార్యవర్గ సమావేశాలు

**హైదరాబాద్, మన చౌరాస్తా :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలంగాణ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం నగరంలోని చిక్కడపల్లిలో హోటల్ శ్రీ వేద ప్రీమియంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టీఎస్‌జేయూ) ఆధ్వ ర్యంలో నిర్వహించిన నేషనల్ జర్నలిస్టు యూనియన్



ఆఫ్ (ఇండియా) జాతీయ కార్యవర్గ సమావేశాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభ కార్యక్రమానికి మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టులకు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న విషయం తెలుసునని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టులు నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, ఎన్‌యూజే (ఐ) జాతీయ అధ్య క్షులు సురేష్ శర్మ, జాతీయ ప్రధాన కార్యదర్శి త్రియగ్ నారాయణ, టీఎస్‌జేయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పురుషోత్తం నారగౌని, తోకల అనిల్ కుమార్, స్కూల్ ఆఫ్ జర్నలిజం చైర్మన్ నాగేశ్వరరావు, ఎన్‌యూజే (ఐ) కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాజు పటేల్, అరుణ్ కుమార్, పావుశెట్టి శ్రీనివాస్, కందికొండ మోహన్, చిర్రగోని ఉదయ్ దీర్, ఉప్పలంచి నరేందర్, పోచంపల్లి రజిత, కొన్నె ఉపేందర్, జి.మహేశ్‌కుమార్, తుంగ కౌశిక్, నాగరాజు, శ్రీనాథ్, అవునురి సంపత్, గట్టు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







కాళేశ్వరం పేరుతో తెలంగాణ

## సొమ్ము నాశనం

- హైకోర్టు తీర్పుపై ఎందుకు సంబరాలు చేస్తున్నారు
- త్వరలోనే సంరాల రాంబాబులను లోపలేయడం ఖాయం
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు సంబరాలు చేసుకుం టున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. త్వరలోనే సంబరాల రాంబాబులను లోపలేస్తామని హెచ్చరించారు. గురువారం మ మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, హరీశ్.. ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. హైకోర్టు తీర్పుపై బీఆరఎస్ నాయకులు అబద్ధాలు చెబుతున్నారన్నారు. కాళేశ్వరం కేసులో హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని ఎంపీ తెలిపారు. కాళేశ్వరంలో దోపిడీ చేసిన వాళ్లను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. తన సొంత బ్రాండ్ కోసమే కేసీఆర్ కాళేశ్వరం కట్టారని.. తెలంగాణ సొమ్మును నాశనం చేశారని ఆరోపించా రు. బ్రాండ్ కోసమే కేసీఆర్ తట్టెడు అబద్ధాలు, పిట్ట కథలు చెప్పారని మం డిపడ్డారు. రెండు సంవత్సరాలకే కాళేశ్వరం ఎందుకు కుంగిపోయిందని ఎంపీ ప్రశ్నించారు. '24 గంటల్లో సినిమా చూపిస్తామన్న బీజేపీ ఎక్కడికి పోయిందన్నారు. సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతోందన్నారు. బీజేపీ నాయకులు వెంటనే సీబీఐతో విచారణ చేయించండని డిమాండ్ చేశారు. మానిపోయిన గాయానికి మళ్లీ మందు పెట్టేందుకు కేసీఆర్ బయటకు వచ్చారని వ్యాఖ్యానించారు. సెంటిమెంట్ డైలాగులతో ప్రజ లను మళ్లీ మోసం చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో మేడిగడ్డ గుండెకాయ అన్నారని.. మేడిగడ్డ కుంగిపోయాక కాళేశ్వరం కూలిపోయి నట్టే కదా అని ఎంపీ అడిగారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే ప్రమాదమని ఎన్‌డీఎసఏ చెప్పిందన్నారు. బీఆరఎస్ అధికారంలో ఉన్నప్పుడే కాళేశ్వ రం కూలిపోయిందన్నారు. నాణ్యత పాటించకుండా ప్రాజెక్ట్ కట్టి.. కూలి పోగానే కాంగ్రెస్‌పై కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ ఏర్పాటును కోర్టు తప్పు పట్టలేదని తెలిపారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా విచారణకు రమ్మన్న అంశంపై మాత్రమే కోర్టు అభ్యంతరం తెలిపిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అప్పు పుట్టకపోతే కార్పొరేషన్ ఏర్పాటు చేసి అప్పు తెచ్చారని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



# ముల్కనూరు సహకార సంఘం పర్యటన

- **కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ప్రశంసలు**

**హనుమకొండ, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి గురువారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ సంఘం గోదాం, పత్తి పరిశ్రమ, బియ్యం పరిశ్రమ వంటి విభాగాలను సందర్శించి కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు. అలాగే ఏర్పాటు చేసిన ప్రజెంటేషన్ ద్వారా సంఘం నిర్వహణ విధానం, రైతులకు అందుతున్న సేవలు, లాభాల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముల్కనూరు సంఘం నమూనాను దేశవ్యాప్తంగా అనుసరించగలిగితే అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. సంఘం ద్వారా రైతులకు అందుతున్న ప్రయోజనాలను చూసి తాను ఎంతో ప్రభావితమయ్యానని ఆనందం వ్యక్తం చేశారు. మరో కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ చేతుల మీదుగా కొత్తకొండ, భీమదేవరపల్లి, వంగర, మాణిక్యపుర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సంఘం కార్యకలాపాలను విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన నిర్వాహకుడు రామిరెడ్డి, ఉప ప్రధాన నిర్వాహకుడు సతీష్, అదనపు కలెక్టర్ రవి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వాజిద్ అలీ, జిల్లా నిర్వహణాధికారి మహేందర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలు స్రవంతి, గ్రామ సర్పంచులు జాలి ప్రమోద్ రెడ్డి, మాచర్ల కుమారస్వామి, సిద్ధమల్ల రమ, గజ్జెల సృజన, కేతిరి లక్ష్మారెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఏపీఎం వేణు, ఏపీవో కుమారస్వామి, వ్యవసాయ అధికారి పద్మ, సహాయ వ్యవసాయ అధికారి కమలహాసన్ తదితరులు పాల్గొన్నారు.







ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు

# బహుమతుల పంపిణీ

**వరంగల్, మన చౌరాస్తా :** వేలేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరపు ఆఖరి పేరెంట్స్ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ సత్యం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో 6, 7, 8, 9వ తరగతుల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ముఖ్య అతిథిగా హాజరైన వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేలేరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో పాఠశాలలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి మరిన్ని కొత్త పథకాలు అమలు చేయనుందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం సర్పంచ్ యాదగిరి విద్యార్థులకు స్వయంగా బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- **స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**నమస్తే జనగామ (జఫర్ గడ్):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. జఫర్ గడ్ మండలంలోని రఘునాథపల్లి, తిమ్మంపేట గ్రామాల్లో సుమారు 37 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదల సొంతింటి కల సాకారమవుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేసిందని, కానీ ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన రెండు ఏళ్లలోనే ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా వంటి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 8 లక్షల కోట్ల అప్పుకు నెలకు 7 వేల కోట్ల వడ్డీ చెల్లిస్తూ కూడా సంక్షేమ పథకాలను ఆపకుండా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు.నియోజకవర్గ అభివృద్ధిపై తనకున్న సంకల్పాన్ని వివరిస్తూ, ప్రతి గ్రామానికి గోదావరి జలాలు అందించి ప్రతి ఎకరాన్ని సాగులోకి తీసుకురావడమే తన లక్ష్యమని శ్రీహరి తెలిపారు. రఘునాథపల్లి గ్రామంలో గత రెండేళ్లలో కోటి 76 లక్షల రూపాయలతో, తిమ్మంపేటలో 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. వెంకటాపూర్ క్రాస్ నుండి సాగరం క్రాస్ వరకు డబుల్ రోడ్డు మంజూరు చేస్తామని, అలాగే కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ తప్పు చేయలేదని, అందుకే నిక్కచ్చిగా మాట్లాడుతానని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధానికి సర్పంచ్, పాలకవర్గం తీసుకున్న నిర్ణయానికి పూర్తి మద్దతు ప్రకటించారు. త్వరలోనే 2 లక్షల కొత్త పెన్షన్లు, కోటి 10 లక్షల కుటుంబాలకు ఇందిరా కుటుంబ భీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లు ఎడ్ల వెంకటయ్య, చాడ కవిత రాజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, వివిధ శాఖల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఖిలాషాపురంలో

# రోడ్డు ప్రమాదం

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** రఘునాథపల్లి మండల పరిధిలోని ఖిలాషాపూర్ రోడ్డుపై గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రఘునాథపల్లి నుంచి ఖిలాషాపూర్ వైపు వెళ్తున్న ట్రాలీ ఆటోను, ఎదురుగా వస్తున్న బైక్ ఢీ కొన్నాయి, ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న ఉప్పుగల్ గ్రామానికి చెందిన యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఖిలాషాపూర్ గ్రామానికి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించినప్పటికీ, అది అందుబాటులో లేకపోవడంతో సకాలంలో చేరుకోలేకపోయింది. దీంతో క్షతగాత్రుడి పరిస్థితిని గమనించిన స్థానికులు, ఆటోలో అతడిని చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# ఫారెస్ట్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన విద్యార్థులు వ్యవసాయ మార్కెటింగ్ కోర్సు భాగంగా ముల్కనూర్ కోఆపరేటివ్ రూరల్ క్రెడిట్ అండ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ మరియు స్థానిక మహిళల డెయిరీ యూనిట్‌ను విద్యా పర్యటనగా సందర్శించారు. ఈ పర్యటనలో బి.ఎస్‌సి (హానర్స్) ఫారెస్ట్రీ రెండవ సంవత్సరం చదువుతున్న సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పర్యటన సందర్భంగా విద్యార్థులు సహకార మార్కెటింగ్ వ్యవస్థలు, డెయిరీ నిర్వహణ, గ్రామీణ పారిశ్రామికత వంటి అంశాలపై ప్రాయోగిక పరిజ్ఞానం పొందారు. అలాగే వ్యవసాయ మార్కెట్ల పని విధానం, సరఫరా గొలుసుల నిర్వహణ (సప్లై చైన్), రైతులకు సహకార సంఘాలు అందించే సేవలు మరియు వాటి ప్రాధాన్యం గురించి ప్రత్యక్షంగా అవగాహన సాధించారు. మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న డెయిరీ యూనిట్ కార్యకలాపాలు విద్యార్థులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం కాలేజ్ డీన్ డా. బి. ప్రవీణ మరియు కోర్స్ ఇన్‌చార్జ్ డా. ఎం. మహేశ్ నాథ్ (ఎకనామిక్స్) మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది. మొత్తానికి ఈ విద్యా పర్యటన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచి, సహకార సంస్థలు మరియు మహిళా శక్తితో నడుస్తున్న గ్రామీణ వ్యాపారాలపై విలువైన అవగాహన కల్పించినట్లు ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి, సంఘ ఉద్యోగి వేణుగోపాల్ తెలిపారు.

